కథలు రాసే భార్య!

ప్రతాప రవిశంకర్

లైటు వెలుగుతోంది. మంచం మీద పడుకుని తన భార్య రాసిన కథ చదువుతున్నాడు గోపాలరావు. పైన ఫ్యాను ఫుల్ స్పీడ్‌లో తిరుగుతోంది. అప్పటికి రాత్రి పది గంటలు దాటింది. అతనికి నిద్ర వస్తోంది. ఐనా పట్టుదలగా ఆ కథను చదువుతున్నాడు.

కథ బాగా వుంది. అందులోనూ అది తన భార్య లలిత రాసిన కథ.

గోపాలరావుకు సాంఘిక కథలు చదవడం ఇష్టం లేదు. ఎప్పుడయినా డిటెక్టివ్ నవలలు చదివేవాడు. సినిమా పత్రికల్లో బొమ్మలు చూసేవాడు. అతను పెళ్ళి చూపులకు వెళ్ళినప్పుడు ఆ అమ్మాయి కథలు రాస్తుందని అతనికి తెలిసింది. ఐనా అతను అంతగా పట్టించుకోలేదు. లలిత బావుంది. చేసుకున్నాడు. అంతే.

అతను ఓ ప్రఖ్యాత రచయిత్రిని చేసుకున్నాడని తెలిసిన తర్వాత అతన్ని ఫ్రెండ్సందరూ అభినందించారు. రచయిత్రిగా భార్య విలువను అప్పుడు తెలుసుకున్నాడు గోపాలరావు. అతనికి బాగా సంతోషం కలిగింది. రచయిత్రిని చేసుకోవడం వల్ల తన వాల్యూ కూడా పెరిగినట్టు అర్థం చేసుకున్నాడు.

సినిమా తారల తర్వాత కథలు రాసే వాళ్ళంటే, అదీనూ రచయిత్రులంటే బాగా క్రేజ్ వుందని తెలుసుకున్నాడు. లలితతో కలిసి హైదరాబాదులో కొత్త కాపురం పెట్టిన తర్వాత ఆ వీధిలో వాళ్ళందరికీ చాలా తక్కువ వ్యవధిలోనే ఈ మధ్య వుధృతంగా కథలు రాస్తున్న లలిత ఆ వీధిలోనే అద్దెకు వచ్చినట్టు తెలిసింది. ఇక ఆ రోజు నించీ రోజూ ఎవరో ఒకరు లలితను చూట్టానికి రావడం మొదలు పెట్టారు. వాళ్ళలో ఎక్కువ మంది కాలేజీలో చదువుకుంటున్న అమ్మాయిలే.

అప్పటినించీ గోపాలరావు రోడ్డు వెంట వెళుతుంటే "కథలు రాసే లలితగారి భర్త ఈయనే" అని సాయంత్రంపూట అరుగుల మీద కూర్చుని కబురు చెప్పుకుంటున్న ఆడవాళ్ళు చిన్నగా చెప్పుకోడం అతను ఎన్నోసార్లు విన్నాడు. అతనికి అప్పుడు లలితమీద అభిమానం రెండింతలయిపోయింది. లలితమూలంగా తనకి ఎంత గుర్తింపు? పైగా లలిత వచ్చినవారందరికీ తను కథలు రాయడంలో తన భర్త ఎంతగానో సహకరిస్తున్నాడని చెబుతోంది... గోపాలరావు పొంగిపోతున్నాడు.

కాపురానికి వచ్చే నాటికి లలిత నలభై కథలు పైగానే రాసింది ఐనా వాటిల్లో గోపాలరావు ఒక్క కథను కూడా చదవలేదని తెలిసి లలిత ఎంతో బాధ పడింది. కథలు చదవడం అలవాటు చేసుకోమని గోపాలరావుకు ఎన్నోసార్లు చెప్పింది.

చదువుతానన్నాడు గోపాలరావు.

ఓరోజు గోపాలరావు ఆఫీసులో పని చేస్తున్న రాజేశ్వరి "పోయినవారం మీ మిసెస్

రాసిన 'ఆస్తిలో' కథ చదివారు కదా" అని అడిగింది.

చదవలేదని చెబితే బావుండదని తల వూపాడు గోపాలరావు.

"ఆ కథలో రాజశేఖరం పాత్ర నాకు అంతగా అర్థం కాలేదండీ ... అంతగా ప్రేమించిన మనిషిని వదిలేసి ఎవరో, ఎవరో వూరూ, పేరూ లేని అమ్మాయిని అతను ఎందుకు చేసుకున్నాడు ?" అని అడిగింది.

గోపాలరావుకు ఏం చెప్పాలో అర్థం కాలేదు... తర్వాత "నాక్కూడా ఆ పాత్ర అంతగా అర్థం కాలేదండీ" అన్నాడు నసుగుతున్నట్టు.

"సర్లెండి, నేనెప్పుడైనా మీ మిసెస్‌ను అడుగుతాను" అన్నది రాజేశ్వరి.

అప్పటికి బతికిపోయాడు గోపాలరావు.

ఇలాంటి పరిస్థితులు అప్పుడప్పుడు ఎదురవుతాయని గ్రహించి తను లలిత రాసిన కథలు చదవకపోవడం బావుండదని వివిధ పత్రికలో పడిన కథలన్నింటినీ ముందేసుకుని చదవడం మొదలు పెట్టాడు.

లలిత ఇంట్లో లేదు. మూడు రోజుల క్రితం వాళ్ళ అన్నయ్య కొడుకు అన్నప్రాసనకు వెళ్ళింది.

అప్పటికే పన్నెండుకు పైగా కథలు చదివాడు గోపాలరావు. కథలన్నీ బాగానే వున్నాయి. ముఖ్యంగా లలిత కథలు రాసిన తీరు చాలా బావుంది.

లలిత రాసినవన్నీ ప్రేమకథలే. అన్ని కథలూ చదివిన తరువాత అతను ఓ ఆశ్చర్యకరమయిన విషయాన్ని గ్రహించాడు. ఏమిటంటే తను చదివిన పన్నెండు కథల్లోనూ పది కథల్లో హీరో పేరు మోహనరావు... దాదాపు ప్రతి కథలోనూ లలిత మోహనరావు పేరు ఎందుకు పెట్టిందో గోపాలరావుకి అర్థంకాలేదు.

పదమూడో కథ చదవడం మొదలు పెట్టాడు. ఓ పేజీ తర్వాత హీరో బయటకు వచ్చాడు. అతని పేరూ మోహనరావే. పైగా ఆ కథ జరిగిన ప్రదేశం లలిత సొంతవూరు. ఆ కాలేజీ కూడా లలిత చదివిన కాలేజే. ఊరూ, ప్రదేశాలూ నిజమయినప్పుడు మోహనరావు కూడా నిజమయివుండవచ్చునని అనుమానం గోపాలరావుకు వచ్చింది.

అలా అనుమానం రాగానే గోపాలరావు ఆ కథను బాగా శ్రద్ధగా చదివాడు. ఆ కథలో హీరోయిన్ కూడా రచయిత్రే. హీరో అయిన మోహనరావు హీరోయిన్ సరోజిని కథలు రాస్తుందని తెలుసుకుని ఆమెతో పరిచయం చేసుకుంటాడు. కొద్దికాలంలోనే సరోజిని హృదయాన్ని దోచుకుంటాడు. ఇద్దరూ బాగా దగ్గరైపోతారు. గాఢంగా ప్రేమించుకుంటారు. పెళ్ళి చేసుకోవాలనుకుంటారు. ఈ విషయం తల్లిదండ్రులతో చెబుతుంది సరోజిని. కానివాళ్ళు ఒప్పుకోరు. మోహనరావు మరీ బీదవాడనీ, అతడిని చేసుకుంటే తన శవాన్ని కళ్ళ చూడవలసి వస్తుందనీ బెదిరిస్తుంది తల్లి. చివరికి సరోజినీ, మోహనరావూ విడిపోతారు. తర్వాత సరోజిని ఎవర్నో పెళ్ళి చేసుకుంటుంది. మోహనరావు కూడా గతాన్ని మరచిపోయి మరో అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాడు. కథ పేరు రాజీ.

కథ చదివి పత్రికను టేబిల్ మీదకు విసిరేశాడు గోపాలరావు. అతని ఆలోచనలన్నీ లలిత మీద వున్నాయి. ఈ కథ నిజంగా కథేనా ? లేక లలిత సొంత కథా ? చదువుతుంటే నిజంగా జరిగినట్టు అనిపిస్తోంది. ఒకవేళ లలిత నిజంగానే మోహనరావు అనే మనిషిని ప్రేమించిందేమో !

అతనికి నిద్ర పట్టలేదు. మనస్సంతా గజిబిజి అయింది. టేబిల్ మీది సిగరెట్ పాకెట్ని అందుకున్నాడు, ఓ సిగరెట్ ముట్టించాడు. తీవ్రమయిన ఆలోచనలో మునిగిపోయాడు. ఓ పదినిమిషాల తర్వాత అతనికి ఓ ఆలోచన వచ్చింది.

లేచి నిల్చున్నాడు.

తలుపులు తెరుచుకుని మధ్యగదిలోకి వెళ్ళాడు. తన భార్య పుట్టింటి నించి బట్టలు పెట్టుకుని తీసుకువచ్చిన పెట్టెను తెరిచాడు. అందులో నాలుగైదు చీరలూ, జాకెట్లూ, పావడాలూ వున్నాయి. వాటన్నింటినీ తీసి కింద పారేశాడు. పెట్టె అడుగున ఓ న్యూస్ పేపరు పరచివుంది. దాన్నికూడా తీసేశాడు. అడుగున ఉత్తరాలు కనిపించాయి.

ఆత్రంగా వాటిని చేతిలోకి తీసుకున్నాడు. మళ్ళీ బెడ్ దగ్గరకు వచ్చి కూర్చున్నాడు.

ఓ ఉత్తరం మడత విప్పాడు. అది లలిత స్నేహితురాలు కృష్ణవేణి దగ్గర్నించి వచ్చిన ఉత్తరం.

మరో ఉత్తరాన్ని చూశాడు. అది మరో స్నేహితురాలు వాణీకుమారి రాసిన ఉత్తరం. ఓపిగ్గా ఒక్కొక్క ఉత్తరాన్నే జాగ్రత్తగా చూస్తున్నాడు. చివరికి అతని కృషి ఫలించింది. ఓ ఉత్తరం మీద సంతకం చూడగానే అతని కళ్ళు మెరిశాయి. 'మోహనరావు' అని వుంది.

గబగబా చదవడం మొదలు పెట్టాడు.

లలితగారికి—

ఈ మధ్య మీ కథలు చదవడం నాకు కుదరడం లేదు. రెండు రోజుల క్రితమే సిరిమల్లె మాసపత్రికలో పడిన మీ 'మరచిపోకు ప్రేమికుడా' కథ చదివాను. ఆ కథ చదువుతుంటే నాకు ఏవో పాత స్మృతులు గుర్తుకు వచ్చాయి. మళ్ళీ నాకు అలాంటి అనుభూతిని కలిగించినందుకు థాంక్స్. త్వరలోనే మీ మరో కథ చదువుతానని ఆశిస్తాను.

— మోహనరావు.

ఆ ఉత్తరాన్నే మళ్ళీ చదివాడు. దాని మీద తారీకు చదివాడు... మూడు నెల్ల క్రితం రాసిన ఉత్తరం.

గోపాలరావు గుండెల్లో ఓ విధమైన మంట చెలరేగింది.

తనే తను అనుమానించింది నిజమైనట్టు మాట. లలిత మంచిది కాదు. ఇంకా ఆ మోహనరావుతో ప్రేమ వ్యవహారాన్ని సాగిస్తోందా? ఏమో! రాగానే తెల్సుకోవాలి.

సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తూ ఆ రాత్రంతా గడిపాడు గోపాలరావు.

* * *

"మూడురోజుల క్రితమే వస్తానన్నావుగా" అడిగాడు గోపాలరావు ఊర్నించి వచ్చిన భార్య లలితతో.

"మా వాళ్ళు వదల్లేదండీ. మా అక్కయ్య మరీ గొడవ. ఇన్ని రోజులకొస్తే బావుండదని... అన్నట్టు మా బావగారు మీ గురించి అడిగారు. తమ్ముడు కూడా వస్తే బావుండేదని. మీకెప్పుడూ ఆఫీసు పనులే. ఇంత పనిగా వుంటే ఎట్లాగ" అన్నది లలిత.

"మోహనరావు కనిపించాడా ఇంతకూ?" ఉన్నట్టుండి అడిగాడు గోపాలరావు

"మోహనరావా? అతనెవరు?" ఆశ్చర్యంగా అడిగింది లలిత.

"మోహనరావు తెలీదూ? నీ కథల్లో హీరో" ఆదో రకంగా అడిగాడు.

"కథల్లో హీరో బయట ఇలా కనిపిస్తాడు? ఐతే ఇంతకీ నేను రాసిన కథలన్నీ చదివారన్నమాట" నవ్వుతూ అన్నది లలిత.

"చదివానులే... ఇంతకీ ఆ హీరో ఎవరు? ఎక్కడ వుంటాడు?"

"హీరో ఎక్కడుండేదేమిటండీ...మీరేం మాట్లాడుతున్నారో నాకు అర్థం కావటం లేదు"

"నువ్వు రచయిత్రివేకాదు మంచి నటివి కూడా. మోహనరావు నీకు తెలీదా?"

"ఏ మోహనరావు?"

"నీ అభిమాని."

"ఓ... అతని గురించా మీరు అడిగేది? అతను రాసిన ఉత్తరం మీరెప్పుడు చదివారు?"

"ఎప్పుడో చదివానులే... అతను ఇప్పటికీ ఉత్తరాలు రాస్తూనే ఉన్నాడా?"

"లేదండీ... అప్పుడేదో నేను రాసిన కథ తన పాత స్మృతులను గుర్తుకు తెచ్చిందని రాశాడు..."

"సరే... ఇదరూ ఎందుకు పెళ్లి చేసుకోలేక పోయారు?" షాక్ కొట్టినట్లు అదిరిపడింది లలిత.

"ఈ రోజు మీ ప్రవర్తన చాలావింతగా వుంది. మనసులో ఏదో వుంచుకొని మాట్లాడుతున్నారు. నేనేమీ అనుకోను... డైరక్టుగా అడగండి" అన్నది లలిత.

"డైరక్టుగానే చెబుతాను... నువ్వు, మోహనరావు ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకోవాలనుకున్నారు. కాని అతను బీద వాడు కావటం వల్ల మీ వాళ్లు ఒప్పుకోలేదు. నువ్వు నన్ను చేసుకున్నావు. మోహనరావు మరెవర్నో చేసుకున్నాడు. అవునా?"

"అర్థమైంది... మీరు 'రాజీ' కథ గురించి చెబుతున్నారు" అన్నది లలిత.

"అవును. ఆ కథ నీ కథే. నీ కథను నువ్వే రాసుకున్నావు."

"అంత గట్టిగా మీరెలా చెప్పగలరు?"

"ఆ కథలో వున్నది మీ వూరే. హీరోయిన్ సరోజిని చదివింది నువ్వు చదివిన కాలేజీలోనే. ఆ వివరాలన్నీ నిజంగా వున్నవే. ఇన్ని నిజమైనప్పుడు మోహనరావు నిజమయిన వ్యక్తి ఎందుకు కాడు?"

"కాదు. ఆ కథలో మా వూరు వుండవచ్చు. మా కాలేజీ వుండవచ్చు. అంత మాత్రాన ఆ కథ నా కథే అనడం అన్యాయం. ఆ కథలోలాగా మా స్నేహితురాలికి జరిగి వుండవచ్చు. లేదా మరొకరికి జరిగితే నాచురాలిటీ కోసం నేను నాకు తెలిసిన వాతావరణాన్ని సృష్టించి వుండవచ్చు. అందులో మోహనరావు కల్పిత వ్యక్తి."

"నేను నమ్మను. ఆ ఒక్క కథలోనే కాదు, నువ్వు రాసిన ప్రతికథలో హీరో మోహనరావే. ప్రతి కథలోనూ ఆ పేరునే ఎందుకు పెట్టాలి? ఇంకా నీకు పేర్లే దొరకలేదా? ఆ మాత్రం అర్థంచేసుకోలేని వాడినికాదు. మోహనరావు నీ ప్రియుడు. ఇప్పటికైనా ఒప్పుకో" అన్నాడు గోపాలరావు కోపంగా.

లలితకు గోపాలరావును ఎలా నమ్మించాలో అర్థంకాలేదు. ఆమె కనులకు అతను గొప్ప మూర్ఖుడిలా కనిపించాడు. అతన్ని చేసుకున్నందుకు మొదటిసారిగా బాధ పడింది. రచయిత్రి కావడం తన దురదృష్టమేమో అనుకుంది.

"అన్ని కథల్లోనూ మోహనరావు పేరు వుండటమే మీరు నన్ను అనుమానించడానికి కారణం అనుకుంటాను. ఒక్కొక్క రచయిత లేక రచయిత్రికి ఒక్కో పేరుమీద ఎందుకో ఇష్టం వుంటుంది. లేదా ఆ పేరు పెట్టిన కథలు ఎక్కువగా అచ్చవడంవల్ల ఆ పేరు కలిసివస్తుందని ఎక్కువ కథల్లో ఆ పేరే పెట్టడం జరుగుతుంది. నా విషయంలోనూ అంతే. మిగిలిన పేర్లు పెట్టి రాసిన కథలన్నింటిలో మోహనరావును హీరోగా పెట్టి రాసిన కథలు ఎక్కువగా అచ్చయినాయి. నేను రాసే కారెక్టర్లకు మోహనరావు పేరు బాగా సూటవుతుంది. అందుకే నేను ప్రతి కథలో ఆ పేరు పెడతాను. అంతేగాని మోహనరావుకీ నాకూ ఎలాంటి సంబంధమూ లేదు. నన్ను నమ్మండి" అన్నది లలిత.

గోపాలరావు మాట్లాడలేదు. లలిత మాటలను నమ్మలేదు. అతనిలో చోటుచేసుకున్న అనుమాన భూతం తొలగిపోలేదు.

ఆ రోజు నుంచీ అతను లలితను మాటలతో హింసించటం మొదలు పెట్టాడు. రోజూకోసారైనా ఆ మోహనరావు ఎవరో, ఎక్కడ వుంటాడో, ఏం చేస్తుంటాడో చెప్పమని అడుగుతూనే వున్నాడు.

రోజు రోజుకీ లలిత జీవితం నరకంగా మారిపోవటం మొదలు పెట్టింది. లలిత ప్రతి చర్యనూ గోపాలరావు అనుమానించడం మొదలు పెట్టాడు. ఓసారి పుట్టింటికి ఉత్తరం రాస్తుంటే "ఆ మోహనరావుగాడికేనా ఉత్తరం?" అని అడిగాడు. ఆ మాటతో లలితకు గోపాలరావంటే పూర్తిగా అసహ్యమేసింది. అతడిని వదిలి పుట్టింటికి వెళ్లిపోదామనుకుంది. కాని— తొందర పడటం మంచిది కాదని అతడి మాటలనూ ప్రవర్తననూ సహిస్తూ అక్కడే వున్నది. తన తప్పును గోపాలరావు తెలుసుకుంటాడని ఎదురు చూస్తోంది.



ఇద్దరి మధ్య మాటలు లేకుండా పోయాయి

ఇలా వుండగా ఓ రోజు లలిత ఎప్పుడో ఓ వారపత్రికకు పంపిన కథ అచ్చయి పత్రిక ఇంటికి వచ్చింది. ఆ కథను గోపాలరావు చదివి మళ్ళీ మండిపడ్డాడు. ఆ కథలో హీరో పేరూ మోహనరావే.

లలిత ఏమీ మాట్లాడలేదు.

ఆ రోజు సాయంత్రం గోపాలరావుకు కోఠీ సెంటర్లో తన క్లాస్‌మేట్ సూర్యారావు కనిపించాడు.

"ఏరోయ్ ఇక్కడ తిరుగుతున్నావ్ ?" గోపాలరావే ముందుగా అతన్ని చూసి పలకరించాడు.

"ఈమధ్యనే ఇక్కడకు ట్రాన్స్ఫరయింది. నల్లకుంటలో వుంటున్నాను." చెప్పాడు సూర్యారావు.

ఇద్దరూ దగ్గర్లోవున్న హోటల్లోకి వెళ్ళికూర్చున్నారు. "ఏమిటి విశేషాలు ?" అడిగాడు గోపాలరావు.

"ఏమున్నాయ్ అంతా కులాసా... ఈ మధ్యనే నా చెల్లెలు పెళ్ళి చేశాం. రేపల్లె ఇచ్చాం"

"ఊః ... ఇంకా కథలు రాస్తూనే వున్నావా ?"

"ఆః... ఏం కథలూ ? వెధవ కథలు, విసుగుపుట్టింది. వెధవ న్యూసెన్స్ రాయడం మానేశాను" అన్నాడు అదోలా సూర్యారావు.

"ఏం ? ఎందుకు మానేశావ్ ?"

"అదంతా ఓ కథలే"

గోపాలరావు ఏదో అడగబోయేడు. ఇంతలో సర్వరు వచ్చాడు. సూర్యారావు రెండు ప్లేట్లు ఉప్మా చెప్పాడు.

"ఏమిటా కథ ?" కుతూహలంగా అడిగాడు గోపాలరావు. తర్వాత. అతని మనసులో తన భార్య లలిత వుంది.

"ఏముంది ఆ కథల మూలంగానే నా సంసారంలో కలతలు వచ్చాయి"

"కలతలా ? ఎలా వచ్చాయి ? వివరంగా చెప్పరా ఇంట్రెస్టింగ్‌గా వుంది" కావాలనే సూర్యారావును తొందర పెట్టాడు.

"నీకు కథలు చదివే అలవాటు లేదు కాబట్టి తెలీదు. నా కథలు ఎక్కువగా చదివే ఎవరికైనా తెలుస్తుంది నేను ప్రతి కథలో నా హీరోయిన్ పేరు 'రాజేశ్వరి' అని పెడతానని. పెళ్ళయిన తర్వాత కాపురానికి వచ్చిన నా మిసెస్ నా కథలన్నీ చదివింది. ప్రతి కథలో నా రాజేశ్వరి అని కనబడేసరికి ఆ రాజేశ్వరి ఎవరో నిజంగానే వున్నదనీ మా యిద్దరి మధ్య ఏదో సంబంధముందనీ అనుమానపడింది. ఇక నన్ను వేధించడం మొదలు పెట్టింది ఆ రాజేశ్వరి ఎవరో చెప్పమని. నిజంగా రాజేశ్వరి అ

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్, ప్రపంచమంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని నిరోధించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే :



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం : ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

హాయినిగొల్పే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్న ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు !



ఒక్క దంతవైద్యులు మాత్రమే
దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

DC.C.89 T6

కథలురాసే భార్య!

వెయ గలవాళ్ళు నాకు తెలిసి ఎవరూ లేరని చెప్పాను. వినలేదు. రోజూ నన్ను సాధించటం మొదలు పెట్టింది. ఇలా వుండగా ఆ మధ్య ఓ మాసపత్రికలో అచ్చయిన నా కథను మెచ్చుకుంటూ మా పూర్ణించి రాజేశ్వరి అనే అమ్మాయి ఓ ఉత్తరం రాసింది. అది నా మిసెస్ చేతిలో పడింది. దాంతో తన అనుమానం నిజమే ననుకుంది. అప్పట్నించీ ఆ రాజేశ్వరి ఎవరో చెప్పమని నా ప్రాణాలు తీస్తోంది. ఎవరని చెప్పేది? ఇప్పటికి ఆర్నెల్లనించీ ఇంతే. ఎవరికయినా చెప్పకుంటే సిగ్గుచేటు. నా గా శ్రీమతికే ముద్దు మాటలు రావు. అందుకే ఎందుకీ వేధన గొడవని కథలు రాయడం మానేశాను'' అన్నాడు సూర్యారావు.

సర్వరు ఉప్మా ప్లేట్లను వారి ముందు వుంచాడు.

గోపాలరావుకు సూర్యారావు చెప్పిన మాటలు వినగానే చాలా ఆశ్చర్యమేసింది. ఆ తర్వాత బాధ కూడా కలిగింది. అన్యాయంగా లలితను అనుమానించానేమో అనే పశ్చాత్తాపం కలిగింది. ఐనా అంతటితో వూరుకోలేదు.

''అవునూ... ఇంతకీ రాజేశ్వరి అనే అమ్మాయి లేదా?'' అడిగాడు గోపాలరావు—సూర్యారావును.

''రాజేశ్వరీలేదూ పాడూ లేదు. ఎందుకో నాకు మొదటి నించీ ఆ పేరంటే ఇష్టం. అదీగాక నా కథల్లో హీరోయిన్లకు రాజేశ్వరి పేరు పెట్టినవే ఎక్కువ పాపులర్ అయ్యాయి. అప్పట్నించీ నేను ప్రతి కథలోనూ రాజేశ్వరి పేరు పెట్టటం మొదలు పెట్టాను. అన్నట్టు నీ మిసెస్ లలిత రచయిత్రే కదా... కావాలంటే ఆమెను అడుగు తెలుస్తుంది'' అన్నాడు సూర్యారావు.

ఆ మాటలు కూడా విన్న తర్వాత గోపాలరావు మనసంతా వికలమయిపోయింది. తను తన మాటలతో, ప్రవర్తనతో లలితను ఎంతటి చిత్రహింసకు గురిచేశాడో అర్థమయింది. తనమీద తనకే అసహ్యమేసింది. ఓ మనిషి మనసు తెలుసుకోకుండా కేవలం అర్థంలేని అనుమానంతో మూర్ఖుడిలా ప్రవర్తించాడు.

సూర్యారావు బిల్లు చెల్లించాడు.

రోడ్డుమీదకు వచ్చారు.

''చీకటి పడింది ఓ ముఖ్యమయిన మనిషిని కలుసుకోవాలి. నిన్ను మళ్ళీ కలుస్తాను. నువ్వు నీ మిసెస్ ఓ ఆదివారం మా ఇంటికిరండి'' అని తన అడ్రసుచెప్పి వెళ్ళిపోయాడు సూర్యారావు.

తర్వాత గోపాలరావు అక్కడే ఆగివున్న ఆటోరిక్షాలోఎక్కి తన ఇంటి అడ్రసు చెప్పాడు. అతనికి ఎంతో ఆతురతగా వుంది. తను లలిత పట్ల చాలా దారుణంగా రాక్షసుడిలా బిహేవ్ చేశాడు లలితకు తను వెంటనే క్షమాపణలు చెప్పాలి.

పావుగంట తర్వాత ఆటో గోపాలరావు ఇంటిముందు ఆగింది.

ఆటో చప్పుడువిని బయటకు వచ్చిన పక్కింటావిడ అతన్నిచూసి ఓసారి లోపలకు వెళ్ళి తాళంచెవి, దానితోపాటు ఓ మడత పెట్టిన కాగితం తీసుకొచ్చి ఇచ్చింది గోపాలరావుకి.

గోపాలరావుకు చేతులు వణికాయి.

కాగితం మడత విప్పాడు.

ఏమిటిది ?

'మనిషిని మనిషిగా అర్థం చేసుకోలేని మీతో కాపురం చెయ్యలేను. క్షమించండి — లలిత.'

తూలిపడబోయేడు గోపాలరావు.

దంత వైద్యులు చెబుతున్నారు:
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

ఫోర్‌హేన్స్ టూత్ బ్రష్ వాడండి.
ప్రత్యేకంగా రూపొందించబడిన
ఫోర్‌హేన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను
మాలిష్ కూడా చేస్తుంది.



పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హేన్స్ పద్ధతి నేర్చుకోండి. ''పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ'' అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హేన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం.B42-185 పోస్టు బేగ్ 11468, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి.

ఫోర్‌హేన్స్

డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
— దంతవైద్యునిచే సృష్టించబడిన
ఫోర్‌హేన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.

495F-183 TEL